# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 16, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సందర్శించారు. సోమవారం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ క్లాస్ రూంలో మిగతా 2లో..



## గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి
- నగరంలో కేంద్రీయ విద్యాలయం, అంబేద్కర్ కళాశాల, గిరిజన హాస్టల్ ఆకస్మిక తనిఖీ
- తాగునీరు, బాత్రూములు, సమస్యలు పరిష్కరిస్తామని అభయం 5



## గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలి

- ఐద్వా అధ్వర్యంలో ప్రారంభమైన నిరాహార దీక్షలు 5



## దౌర్జన్యం చేస్తున్న వారి నుండి మా భూములకు రక్షణ కల్పించండి..

- చింతకాని తహసిల్దార్‌కు నేరడ గ్రామ రైతు
- ఆలస్యం శంకర్ రావు వినతి

4






## విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



(మొదటిపేజీ తరువాయి..)

విద్యార్థులకు పాఠాలు బోధించారు. తాను ఐ.ఎ.ఎస్ స్థాయి కి ఎదగడానికి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు చదువు తో పాటు ఆటల్లో కూడా ముందుండాలని కలెక్టర్ అన్నారు. ఒక్కసారి పరీక్షలో పెయిల్ అయినా మరోసారి ప్రయత్నించాలన్నారు. కష్టం వచ్చినప్పుడు ధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన తెలిపారు. పాఠశాల కు కావల్సిన మౌళికసదుపాయాల గురించి కలెక్టర్ విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు డి. రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ విద్యాలయంలో రైన్ డే వేడుకలు

- **చిన్నారులకు వర్షాకాలం జాగ్రత్తలు తెలియజేసిన శీలం విద్యాలతా వెంకటరెడ్డి**






మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర పట్టణంలోని భరత్ విద్యాసంస్థలు సోమవారం రైన్ డే వేడుకలను శీలం వెంకటరెడ్డి విద్యాలత పాఠశాల సిబ్బంది చిన్నారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే చాలు, అనేక వ్యాధుల ముప్పు పెరిగిపోతుందనీ ముఖ్యంగా కలుషితమైన నీటి వల్ల ఇన్ఫెక్షన్లు వస్తాయనీ ఇవి పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయనీ అందుకే ఈ సీజన్‌లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఒకే చోట నిల్వ ఉంటే బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులకు నిలయంగా మారి అనేక వ్యాధులు వస్తాయని కనుక ప్రతి విద్యార్థి మీ తల్లిదండ్రులకు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా, ఇన్చార్జి స్రవంతి, ఆర్ట్ టీచర్ పూజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో విష జ్వరాల భారిన పడిన వారిని మంత్రి సందర్శించారు. గత గడిచిన పది సంవత్సరాల కాలంలో గ్రామాల్లో మౌలిక వస్తులపై నిర్లక్ష్యం వహించటం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మొన్నటి వరకు నేను నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగానని తెలిపారు. వందలాదిగా నాకు అప్లికేషన్లు వచ్చాయి గ్రామాల్లో మౌలిక వసతులు సరిగా లేవని తెలిపారు.మేము అంత చేసాం ఇంత చేసామనే ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. మేము ఇచ్చిన మాట ప్రకారం ఒక పాలేరు నియోజకవర్గం లోనే కాదు రాష్ట్రమంతా పేదలకు అండగా ఉంటామన్నారు. గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే అన్నారు. వీలైనంతవరకు ఈ రోజే ముఖ్యమంత్రితో మాట్లాడతానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు రాష్ట్రానికి ఆయువుపట్టు అన్నారు. గ్రామీణ ప్రాంతాలకి రావలసిన నిధుల కొరతను ముఖ్యమంత్రి మంత్రులతో మాట్లాడి గ్రాంట్ వచ్చే విధంగా నేను ఏర్పాటు చేస్తానని అన్నారు. ధనిక తెలంగాణ అని చెప్పుకున్న గత ప్రభుత్వం చూస్తే మౌలిక వసతులకే కొరత కనపడుతుందని తెలిపారు. నేను గత ప్రభుత్వం మీద నింద మోపటం కాదు మౌలిక వసతులే సరిగా చేసుకోలేకపోయారని చెప్తున్నా అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్ని అభివృద్ధి చేస్తాం ఇదే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## పత్తేపరపు మహాలక్ష్మి దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం ఇల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్, పత్తేపరపు సంగయ్య గారి తల్లి పత్తేపరపు మహాలక్ష్మి ఇటీవల కాలంలో దివంగతులయ్యారు. మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తేపరపు మహాలక్ష్మిబి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ వెంకటరమణ నాయక్,మైనార్టీల అధ్యక్షుడు షేక్ జహంగీర్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, ఐలూరు సత్యనారాయణరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, పులిబండ్ల చిట్టిబాబు, బాధాకృష్ణారెడ్డి, మెండెం ఎంకన్న, పగిడిపల్లి దేవిడ్, కోట దేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు, బండారు నరసింహారావు, మస్తాన్ పాషా, పుట్టా పుల్లారావు, సుంకర సునీల్ ధోని తదితరులు పాల్గొని నివాళులర్పించినారు

## సిరిపురంలో అమ్మ మాట- అంగన్వాడీ బాట



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర ప్రాజెక్టు పరిధిలో మధిర సెక్టార్ టు సిరిపురం అంగన్వాడి సెంటర్లో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నారులకు అమ్మ మాట– అంగన్ వాడి బాట అనే కార్యక్రమం ఈనెల 20వ తేదీ వరకు అంగన్వాడి బడి బాట నిర్వహించనున్నారు. సిరిపురంలో జరిగిన అమ్మ మాట – అంగనవాడి బాట ఈ కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ శారద శాంతి పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకను ప్రభుత్వాలు అధికారికంగా జరపాలి

**ఆదివాసి గిరిజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం** : ఆగస్టు 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఆరోజు నీ సెలవుదినంగా ప్రకటించాలని ఆదివాసి సంఘాల కార్యాచరణ వేదిక ప్రభుత్వాలను డిమాండ్ చేసింది సోమవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం మండల పరిషత్తు సమావేశ మందిరం లో ఆదివాసి సంఘాల కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో కుంజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసిల దినోత్సవ కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆదివాసి హక్కులను చట్టాలను కాలరాస్తున్నాయని మండి పడ్డారు ఆదివాసి చట్టాలు హక్కులు సంవత్స సంవత్సరాలకి కనుమరుగు అవుతున్న తరుణం కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం పరిచారూ మణిపూ ర్ రాష్ట్రంలో ఆదివాసి తెగల మీద కొన్ని మతోన్మాద శక్తులు ఊచ కోత కోసి మారణ హెూమం సృష్టిస్తుంటే ఆ రాష్ట్ర ఆదివాసులకి అండగా నిలవ లసిన ప్రధానమంత్రి వారిని కలవడా నికి సమయం లేదు గాని అంబానీ కుటుంబంలో జరిగే వివాహానికి వెళ్లి గడపడానికి సమయం మాత్రం దొరికి oదని ఎద్దేవా చేశారు మా ఊరిలో మా రాజ్యం కావాలని ఏజెన్సీలో గిరిజనులకు అండగా ఉన్న 170 చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఏజెన్సీలో పీసా చట్టం గ్రామసభల ద్వారానే జరిగిన నిర్ణయాలని అమలు చేయాలని ఆదివాసి నిరుద్యోగులకు అండగా ఉన్న 3 జీవో స్థానంలో ఏజెన్సీలో ఆదివాసి నిరుద్యోగులకు 100% ఉద్యోగాలు కల్పించడానికి వీలుగా పటిష్ట చట్టాన్ని తేవాలని ఆదివాసి పోడు సాగు దారులు అందరికీ పూడి పట్టాలు మంజూరు చేయాలని సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాలకు గుర్తు చేసే విధంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఐక్యవేదికతో ఐక్యమై ఆదివాసి దినోత్సవ వేడుక సందర్భంగా ప్రభుత్వాలకు ఐక్యతతో చాటి చెప్పాలని పిలుపునిచ్చారు

# రికవరీని నిలుపుదల కాదు తక్షణం రద్దు చేయాలి..




- హామీలు అమలు చేయకుండా కేసీఆర్ ఇచ్చిన పైసలు లాక్కుంటారా...!?
- చేతనైతే సాయం చేయాలి కానీ అడ్డగోలు నిర్ణయాలతో ఇబ్బంది పెట్టడం సరికాదు..
- బిఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే...
- కొంతమంది వృద్దుల వద్ద చేసిన రికవరీని వెనక్కి ఇవ్వాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- రికవరీ నిలుపుదల పట్ల వృద్దులు హర్షం..
- కేటిఆర్, చైర్ పర్సన్ కాపు

**సీతాలక్ష్మికి ధన్యవాదాలు తెలిపిన వృద్దులు...**

**కొత్తగూడెం, జూలై15(కెరటం న్యూస్):** కాకులను కొట్టి గద్దలకు పెట్టినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వదిలిపెట్టి.. వృద్దులకు ఆసరా కింద కేసిఆర్ ఇచ్చిన సొమ్ములను వసూలు చేసే పనిలో ఉందని, చేతనైతే సాయం చేయాలి కానీ... ఇలా రికవరీల పేరుతో అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని వృద్ధులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, రికవరీని నిలుపుదల చేయడం కాదు పూర్తిగా రద్దు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. పించన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కేటీఆర్ కు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి పలువురు వృద్దులు ధన్యవాదాలు తెలిపారు. వృద్దుల పక్షాన నిలబడి ప్రభుత్వానికి తమ బాధను తెలియజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ఎప్పుడు ప్రజల పక్షాన నిలిచిందని, జీవితపు చివరి అంచుల్లో ఉన్న వృద్దులకు పెద్దకొడుకులా వృద్దులకు ఆసరా పించన్ ద్వారా చేయూతనందించారన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. వృద్దుల నోటికాడ కూడు లాక్కునేందుకు చర్యలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. పించను పైసలు పెంచుతామని చెప్పి వృద్దుల వద్ద రికవరీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క వృద్దులే కాదు రైతుబంధు ఆర్థిక సాయం రైతులు , స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు, జాబ్ క్యాలెండర్ రాక నిరుద్యోగులు, సమయానికి జీతాలు రాక ఉద్యోగులు ఇలా అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతురన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ కాస్తా బాధల తెలంగాణగా మారిందని ఎద్దేవా చేశారు. వేల కోట్లు స్కాంలు చేసే రాజకీయ నాయకులు, బడా బాబులను వదిలిపెట్టి నెలకు రెండు మూడు వేలు పించను తీసుకునే వృద్దుల వద్ద రికవరీల పేరుతో వసూళ్లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పింఛన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేయడం కాదని, తక్షణం రద్దుచేసి కొంతమంది వృద్ధుల రికవరీ చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.

## గార్ల పెద్ద చెరువు పూడిక తీత, మరమ్మతుల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని గార్ల పెద్ద చెరువు పరిధిలోని పంట కాలువల పూడిక తీత, కాలువల మరమ్మత్తులు నిర్వహణ కార్యక్రమాన్ని సోమవారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వ్యక్తిగత నిధులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,ఎంపీపీ భట్టు నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ ఆద్యక్షుధు గూగులోత్ శ్రీను, కట్టా శ్రీనివాస్, గ్రామ నాయకులు గుగులోత్ ఈర్య, గట్టు సాయన్న ,బద్రాజీ, పరుచూరి వెంకటేశ్వరరావు, మాలోత్ బిచ్చా, మాజీ ఐఅర్ఎస్ అధికారి ఖస్నా నాయక్, నాయకులు, రైతు లు, ఇరీగేషన్ ఏ ఈ వంశీ కృష్ణ , తహసిల్దార్ రవీందర్, ఇన్చార్జ్ ఎంపీడీవో రజనీ తదితరలు పాల్గొన్నారు...

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతిపత్రం..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** అంగన్వాడీ టీచర్ లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,పెన్షన్ లు పెంచుతూ, విఆర్ ఎస్ కల్పించాలని, జీవో నెంబరు 10ని తక్షణమే రద్దు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు తాళ్ళూరి పద్మ కోరారు. అంగన్వాడీ ల సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీతంపేట గ్రామానికి వచ్చిన స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కు అంగనవాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .అంగన్ వాడిల సమస్యల పరిష్కరానికి గత ప్రభుత్వ హయాంలో అనేక అందోళన లు,పోరాటాలు చేశామని నాటి మంత్రి సత్యవతి రాథోడ్ తో చర్చలు సైతం జరిపమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కారిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో సుజాత, కనకతార క్రిష్ణ కుమారి తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న చైర్‌పర్సన్ సీతమ్మ





**కొత్తగూడెం, జూలై15(కెరటం న్యూస్):** ఆపదలో ఉన్నప్పుడు సాయం చేస్తే వారు దేవుని కన్నా గొప్పవాళ్లు అనీ నిరూపించారు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.,రెండోవ టౌన్ పట్టణ సీఐ రమేష్ కుమార్, పూర్తి వివరాలలోకి వెళ్తే రామవరం ఏడో వార్డులో సావిత్రమ్మ అనే 90 సంవత్సరాల వృద్ధురాలు నివాసం వుండేది.ఆమెకు కుటుంబ సంబంధికులు ఎవరూ లేరు.ఆమెకి ఉన్న ఒకే ఒక ఆధారం ఆమె సోదరుడు శ్యామ్.చెల్లెలు అంటే అన్నకి పంచప్రాణాలు.అన్నకు పెళ్లి అయిన తర్వాత భార్య కొడుకు కూడా చనిపోయారు.తర్వాత అన్న ఇంకో పెళ్లి చేసుకున్నాడు. కాలక్రమేనా ఆమె అన్న కూడా చనిపోయాడు.అన్న చనిపోయిన తర్వాత వదిన కూడా ఏడో నెంబర్ బజార్లో ఉంటున్న ఇంటికి తాళం వేసుకొని వెళ్లిపోయింది. సావిత్రమ్మ కూటి కోసం అక్కడక్కడ వంటలు,పనులు చేసుకుంటూ జీవితం వెళ్లబుచ్చుతుంది.ఆమెకి కూడా వయస్సు మీద పడుతుంది పనిచేయలేని స్థితికి చేరుకుంది తిరిగి రామవరం లోని తన అన్న ఇంటి దగ్గరికి వచ్చింది.కానీ ఇంటికి వేరే తాళం వేసి ఉండడంతో ఆమెకి ఏమి చేయాలో తెలవక ఎండనక వాన ఆనక ఇంటి బయట కాలం వెళ్లపుచ్చుతుంది.అలా బాధపడుతున్న విషయం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి టూ టౌన్ సీఐ రమేష్ కుమార్ కి , తెలియడంతో వాళ్ళు వచ్చి మున్సిపల్ సిబ్బంది సహాయం తో ఆ ఇంటి తాళం పగలగొట్టి దగ్గర ఉండి ఇల్లు మొత్తం శుభ్రం చేయించి ఆమె ఉండ దానికి తగిన ఏర్పాట్లు చేశారు.ఇది చూసిన జనం కర్తవ్యంలోనే కాదు తోటి వారిని ఆదుకోవడంలో కూడా పోలీసులు,ప్రజాప్రతినిధులు ముందు ఉటాం అని వాళ్ళు నిరూపించారని పలువురు ప్రశంసించారు.మంచి మానవత దృక్పథంతో వృద్ధురాలికి అన్ని విధాలుగా అండగా ఉన్న టూ టౌన్ సిఐ రమేష్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహన్, జవాన్ రామారావు, టూ టౌన్ ఏఎస్ఐ ఇస్తరి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రావు, కానిస్టేబుళ్లు రాజా, వజ్జా వెంకటేశ్వర్లు ఆర్ పి సునీత, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు రాయల

- భాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఖమ్మానికి వస్తున్న కాంగ్రెస్ నేత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మంగళవారం జిల్లాకు రానున్నారు. హైదరాబాద్‌లో భాధ్యత లు స్వీకరించి గిడ్డంగుల శాఖపై అధికారులతో సమావేశాలు నిర్వహి ంచి ఇక్కడికి వస్తున్నారు. తన పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 08:00 గంటలకు నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం వారి స్వగృహం వెంకటాపురం గ్రామంలో వారి నివాసాని కి చేరుకుంటారు. ఉదయం 10:00గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళతారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు ఖమ్మం పట్టణంలోని వి.వి.సి ఫంక్షన్ హాల్ నందు, బంధు మిత్రుల అధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు, తదనంతరం ఖమ్మంలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు రాయల నాగేశ్వరరావు అందుబాటులో ఉంటారు.

### ఉదయ్ కుటుంబానికి అండగా నిలవడం అదర్శనీయం: డా.మట్టా దయానంద్

**ఏన్కూరు, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఉదయ్ కుటుంబ సభ్యులకు రూ.86,651 ఆర్థిక సహాయాన్ని యువ సేవ సమితి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. సోమవారం ఏన్కూరు మండలం టియల్ పేట గ్రామానికి సంబంధించిన సగ్గుర్తి ఉదయ్ నాలుగు సంవత్సరాల కుమారుడు డాబా పైనుంచి కింద పడి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. ఆర్థిక సహాయం చేయమని యువ సేవా సమితి సంప్రదించిన వెంటనే, సమితి సభ్యులు స్పందించి దాతల సహకారంతో రూ. 86,651 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

# దౌర్జన్యం చేస్తున్న వారి నుండి మా భూములకు రక్షణ కల్పించండి..

- చింతకాని తహసిల్దార్ కు నేరడ గ్రామ రైతు
- ఆలస్యం శంకర్ రావు వినతి

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** మా సొంత భూములపై తప్పుడు ఆరోపణలు చేస్తూ... మా పేరున ఉన్న సొంత భూము లను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ దౌర్జన్యం చేస్తున్న వారి నుండి మా భూములకు రక్షణ కల్పించండి.. అంటూ చింతకాని తహసిల్దార్ ఏ. రమేష్ కు కు నేరడ గ్రామ రైతు ఆలస్యం శంకర్ రావు వినతి పత్రం సమర్పిం చారు. నేరడ గ్రామ రెవెన్యూ పరిధిలో తన తల్లి గారైన అలస్యం లక్ష్మి పేరుతో గోగుల సీతారాములు అను వ్యక్తి నుండి సర్వేనెంటర్ 347/ఆ1/2లో ఎ.1-20 కుంటలు 11-2-2019 వ తేదీన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 1116/2019 ద్వారా భూమిని కొనుగోలు చేశానని, అదేవిధంగా తన భార్య ఆలస్యం చైతన్య పేరుతో గోగుల తిరపమ్మ అను వ్యక్తి నుండి సర్వే నెంటర్ 346/అ/1/2 లో ఎ.1-20 కుంటలు 26-11-2018 వ తేదిన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు రిజిస్టర్ డాక్యుమెంట్ సెంబర్ 9513/2018 ద్వారా భూమిని కొనుగోలు చేశానని తహసీల్దారు ఎ. రమేష్ కు తెలిపాడు. ఇట్టి భూములకు ధరణి పాస్ బుక్ అలస్యం లక్ష్మి పేరున ఖాతా నెం 873 పట్టాదార్ పాస్ బుక్ టి.26020070615 మరియు అలస్యం చైతన్య పేరున ఖాతా నెం 60452 పట్టాదార్ పాస్ బుక్ టి.26020071284 మంజూరి



అయినవి. ఇట్టి భూములు మాకు అమ్మిన వారు గత 48 సంవత్సరాలు గా ఫీల్డ్ నందు ఉన్నారు. మేము కొనుగోలు చేసిన భూమి మా స్వాధీనంలో ఉన్నది. కానీ మా గ్రామనికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మా భూమి లోకి ప్రవేశిస్తున్నారు. ఇట్టి విషయంలో గతంలో గొడవలు జరగగా కేసులు అయి న్యాయస్థానంలో కేసు నడుస్తున్నదని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత శనివారం పలు వార్తాపత్రికల్లో అసంబద్ధ వార్తలు నేను కబ్జా దారుడిని అని కథనాలు ప్రచురించాయని తహసీల్దారు కు గుర్తు చేశారు. మా యొక్క గ్రామములో గల భూములపై కొందరు వ్యక్తులు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకొని, చేయించుచూ మా గ్రామంలో గల కొందరు దళితులను అడ్డుగా పెట్టుకొని రైతులపై దౌర్జన్యాలకు పాల్పడుతూ నన్ను, చిన్నకారు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయం పై గతంలో ఉన్న తహసిల్దార్ గారిని సంప్రదించగా వారు గర్దవార్ గారిని, సర్వేయర్ గారిని మా గ్రామనకు వచ్చి సర్వే(ఎంక్వయిరీ) చేసి వారు అక్రమంగా పొందినటువంటి పాస్ పుస్తకములను, ఆన్లైన్ పహణీలను నిలిపివేయుట జరిగిందని తెలిపారు. వీరిలో ముఖ్యంగా తొలుపనూరి సత్యనారాయణ, చిట్టూరి అచ్యుత్ రామ చౌదరి వీరుయిరువురు కలిసి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకొని దాని నుండి మరికొంత మం దికి అవే హద్దులను మార్చి మార్చి వేస్తూ అందరికి ఒకే సర్వే నెం.356, 357/ఎ, 297 ఈ యొక్క సర్వే నెంబర్ లలో ఏ సర్వే నెం.లలో ఎంత భూమి ఉంది అని కూడా తెలియకుండా వారికి ఇష్టం వచ్చిన హద్దులను, పేర్లను మారుస్తూ ఎవరికైనా రిజిస్ట్రేషన్ చేపిస్తే ఆ 3 సర్వే నెంబర్లు వేసి పలు రిజిస్ట్రేషన్లు చేయించి మోసాలకు పాల్పడుతూ మా గ్రామంలో సన్న, చిన్నకారు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ, మమ్ములను వ్యవసాయ పనులు చేసుకోకుండా, మాకు మనశ్శాంతి లేకుండా ఇబ్బందులకు గురిచేస్తూనారని తహసీల్దారు కు ఫిర్యాదు చేశాడు. వీరు చేయించుకున్న తప్పుడు రిజిస్ట్రేషన్ల సంభందించి అన్ని ఆధారములను తన ఫిర్యాదుతో పాటు జతప రిచినట్లు ఆలస్యం శంకర్ రావు తెలిపారు. గతంలో వీరు అక్కడ ఉన్నటువంటి పెన్సింగ్ రాళ్ళను ధ్వంసం చేసినారు. వీరిపై గతంలో కూడా చింతకాని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. మమ్ములను ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని చెప్పి బెదిరిం చుచూ మా గ్రామంలో అశాంతిని నెలకొల్పు తూ మా గ్రామంలో రైతులను వ్యవసాయం చేసుకోనీయకుండా ఇబ్బందులకు గురిచేస్తూ నారు ఈ యొక్క విషయాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఇలాంటి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని మా గ్రామ రైతులకు న్యాయం చేయాలని తహసీల్దారు ఏ. రమేష్ కు తెలిపారు.



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులనుపరిష్కరించాలని అది కారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన

# బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశం మదిరంలో జిల్లా కలెక్టర్ అధికారుల తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. స్వయంగా ఒక్కొక్కరి దరఖాస్తులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరిం చాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్‌లో పెట్టవద్దని, వార వారం ఫిర్యాదులు పరిష్కరించి. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో నివసిస్తున్న గోపోజు సురేష్ వికలాంగుల కోటా కుటుంబ పోషన, జీవనోపాధి కొరకు కిరాణం షాపు పెట్టుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరుతూ కలెక్టర్ కు వినతి సమర్పించారు. అదేవిధంగా గాదెగాని సునీత వికలాంగురాలు ఉపాధికోసం కిరాణ షాపుకు అనుమతికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు అందించారు. అట్టి వినతులను ఎస్సీ కార్పోరేషన్ అధికారులకు పంపడం జరిగింది. కొణిజర్ల మండలం గద్దలగూడెం తమ్మినేని సీతారాములు 2022-23 ఉపసర్పంచ్ గా ఉన్న కాలంలో చేసిన పనులకు స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు ఇప్పించమని సమర్పించిన దరఖాస్తుకు సంబంధిత పంచాయతీరాజ్ అధికారులకు పంపడం జరిగింది. బోనకల్లు మండలం ఆళ్ళపాడు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 338, 339 చేబ్రోలు రాజగోపాలం, చేబ్రోలు కృష్ణయ్యలకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ప్రభుత్వ రికార్డు లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకములు ఇప్పించవలసిందిగా కోరుతూ వినితి సమర్పించారు. అలాగే బోనకల్లు మండలం పెద్దబీరవల్లి రెవెన్యూ రికార్డు లో ఉన్న సర్వే నెం. 90/అ/1 లో ఉన్న 29 కుంటల భూమి తగాదాలను పరిష్కారించాలని సాధం శ్రీనివాసరావు కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఇట్టి వినతులను సంబంధిత రెవెన్యూ అధికారులకు పంపడం జరిగింది.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలు..

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటలను అత్యధిక విస్తీర్ణంలో సాగు చేయడం కొరకు రైతులకు ప్రోత్సాహకాల అందిస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ అన్నారు. ఇందులో భాగంగా రైతులకు 90శాతం రాయితీపై మొక్కలు అంతర పంట మరియు యాజమాన్యాలకు రూ. 4200 చొప్పున అందించబడుతుందని రమణ తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 11500 ఎకరాలలో ఆయిల్ పాం తోటలు సాగులోకి తీసుకు రావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది పామాయిల్ పంటపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారనీ, అలాంటి అపోహలు రైతులు నమ్మొద్దని అయన తెలిపారు. పామాయిల్ పంట ఒకసారి నాటుకున్నట్టయితే దాదాపు 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని తెలిపారు. కోతులు బెడద గాని దొంగల బెడద గాని ఉండదనీ, అలాగే నాలుగు సంవత్సరాలు నుంచి దిగుబడి కచ్చితంగా వస్తుందనీ, ఒకవేళ తోటలో ఎక్కడైనా బెరుకు మొక్కలు గాని లేదా ఆఫ్ టైప్ మొక్కలు గాని ఒకటి రెండు కనిపించినట్టయితే మా ఫీల్డ్ ఆఫీసర్స్ కి మీరు చెప్పినట్టు అయితే వారు వచ్చి చూసి ఆ మొక్కలను వెంటనే రీప్లేస్ చేయించడం జరుగుతుందని అయన వెల్లడించారు. ఆ మొక్కల స్థానంలో వేరే మొక్కలు ఇవ్వడం జరుగుతుంది. ఆ రెండు మొక్కలను చూసి రైతులు ఎవరో అధైర్య పడొద్దు ఆ మొక్కలను ఫ్రీగా ఎటువంటి రుసుము చెల్లించకుండానే పొందవచ్చు కాబట్టి రైతుల ఎవరు కూడా ఇలాంటి అపోహలు పెట్టుకోకు పెట్టుకోవద్దని తెలియజేశారు. అంతేకాకుండా రైతు సోదరులకు ఆయిల్ పాం పంటను వేసుకొని తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఆయిల్ పంట వేసుకున్న తర్వాత పంటపై ఎటువంటి సందేహాలు అనుమానాలు ఉన్నా వారు తప్పకుండా సంబంధిత ఉద్యానాధికారి గాని లేదా జిల్లా ఉద్యాన అధికారిని కానీ సంప్రదించాలని తెలిపారు.

## గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలి

- ఐద్వా అధ్వర్యంలో ప్రారంభమైన నిరాహార దీక్షలు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రంలోని ముప్పై పడకల ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందు నూరి కవిత, మండల కార్యదర్శి ఆలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభు త్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా మండల కమిటీ అధ్వర్యంలో సోమవారం స్థానిక సిహెచ్‌సి ఆసుపత్రి ముందు నిరాహార దీక్షలను చేప ట్టారు. ఈ దీక్షలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ముప్పై పడకల ఆసు పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఏజెన్సీ మండలంలో ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారుతు ఒదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా హాస్పిటల్ లో మహిళలకు వైద్యం అందించేం దుకు కనీసం మహిళ డాక్టర్ కూడా లేకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికే వర్షాకాల సీజన్ లో అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే హాస్పిటల్ లో వైద్యులు, సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో ఇటివల జరిగిన బదిలీలలో మరి కొంత మంది వైద్య సిబ్బంది బదిలీ పై వెళ్లేందుకు సిద్ధంగా ఉండడం ప్రజలు ప్రభుత్వ వైద్యం కు మరింత దూరం అయ్యే ప్రమాదం ఉందని అందోళన వ్యక్తం చేశారు. దీక్ష శిబిరం వద్దకు వచ్చిన జిల్లా సూపరిండెంట్ వెంకట్రాములుకు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ దీక్షలో మండల అధ్యక్షు రాలు మల్లెల నాగమణి,నాయకులు సిహెచ్ మౌనిక,టి.రమా,మాజీ ఎంపిటిసి వి.పద్మ, కె.సుజాత,పద్మ,ఝాన్సీ, అనూష, కమలా, వసంత, జ్యోతి, కోమల, వాణి, టి.పద్మ, సంఘిభావం తెలిపిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగి బికస్నానాయక్, మల్లిబాబు, బి.కాంతారావు, వివిధ ప్రజాసంఘాల నాయకులు బి.హరినాయక్,బి లోకేశ్వరావు, అంబటి వీరాస్వామి,యం.శాంతి కుమార్, వి.పి వెంకటేశ్వర్లు, నంద్యా, బి.ఉపేందర్, ఎ.శ్రీనివాసరావు, నవీన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

గార్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశా ల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని బీసీ గర్ల్స్ హాస్టల్ కి నూతన భవనం నిర్మించాలని మండల కేంద్రంలో ఎస్ఎమ్ఎచ్ హస్టల్ ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో స్తానిక ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షుడు మాగం లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వలన కళాశాలలోకి పశువులు, పందులు మొదలుగునవి వస్తున్నాయని అన్నారు. దీని వల్ల విద్యార్దులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో ప్రహరీ నిర్మాణంకి నిదులు మంజూరు అయ్యాయని వాటికి టెండర్ని పిలువకపోవడంతో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిధులు పక్కదారి మల్లాయని కావున తమ ప్రభుత్వం ప్రహరి నిర్మాణంకి నిదులు మంజూరు చేసీ పనులు ప్రారంబించాలని డిమాండ్ చేశారు. అలాగే శిథిలావస్థలో ఉన్న బిసి బాలికల వసతి గృహానికి నూతన భవనాన్ని నిర్మాణం చేయాలని కోరారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి
- నగరంలో కేంద్రీయ విద్యాలయం, అంబేద్కర్ కళాశాల, గిరిజన హాస్టల్ ఆకస్మిక తనిఖీ
- తాగునీరు, బాత్రూములు, సమస్యలు పరిష్కరిస్తామని అభయం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ బిడ్డలు ఉన్నత స్థితికి చేరుకోవాలని.. చదివిస్తుంటారని అలాంటి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయం, ఎన్ఎస్పీ నగర్లోని అంబేద్కర్ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడి ప్రాంగణంలో మొక్క నాటారు. బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి సమావేశమై పలు అంశాలు చర్చించారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని.. బోధనలో రాజీ పడకుండా తీర్చిదిద్దాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ఇబ్బంది రానీయకుండా.. పరిష్కరిస్తామని అభయమిచ్చారు. చక్కగా చదువుకోవాలని.. రేపటి ఉద్యోగులుగా నిలవాలని ఆకాంక్షించారు. నీటి, భవన సదుపాయ లోటుపాట్లు లేకుండా చూస్తామని అన్నారు. ఆయా ఆకస్మిక తనిఖీల్లో.. తాగునీరు, విద్యార్థుల రవాణా, తాత్కాలిక చార్జీలతో బస్సు సౌకర్యం, రవాణా లోటుపాట్లు, ఇతర సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగెందర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కూర్మా రావు, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ వెంకటేశ్వర రావు, ఏనుగు మహేష్, సందీప్, దిలీప్, కాకి శ్రీను, నగేష్, ఆయా సంస్థల బోధనా, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.